# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

మీ అందరి ఆదరాభిమానములతో సంఘమిత్ర ఐదవ సంవత్సరములోనికి అడుగుపెట్టింది. సంఘమిత్ర మీ అందరికీ విజయదశమి సందర్భముగా ఆయురారోగ్య ఐశ్వర్యవిద్యాప్రాప్తి కలగాలని శుభాకాంక్షలను అందజేస్తున్నది. సంఘమిత్ర జులై సంచికలోని శీర్షికల గురించి పాఠకుల అభిప్రాయములకు, సూచనలకు ధన్యవాదములు. సంఘమిత్ర చేబడుతున్న కార్యక్రమములకు విశేష ఆదరణ లభిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. అమెరికాలోని పలు నగరములనుండి మేధావధానము నిర్వహించమని కోరడం, వేదగణిత పద్ధతులను నేర్పించమని అడగడం మా బాధ్యతను మరింత పెంచింది. రానున్న సంవత్సరములో (జనవరి తదుపరి) వసంతకాలం సెలవులలోను (Spring break), చలికాలం సెలవులలోను (Winter break) వేరే ప్రాంతములలో తరగతులను నిర్వహించవలెనని సన్నాహములు జరుగుతున్నవి. వివరములు వచ్చే సంచికలో ప్రచురించగలము.

గత సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. పదచదరంగం సమాధానములు పంపినవారిలో తప్పులు లేకుండా పంపినవారు లేకపోవడమువలన బహుమతిని ఎవరికీ ఇవ్వడం జరుగలేదు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు డిశంబరు 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. పద'చదరంగం' విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **డిశంబరు 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:
Editor,
Sanghamitra,
12450 Lyric Ct.,
Saint Louis,
MO 63146.

Phone : (314) 878-9516
E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com